

# ఏయూ లుక్స్

తెలుగు మాస పత్రిక

ఆంధ్ర విశ్వవిద్యాలయం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్

ANDHRA UNIVERSITY
Accredited by NAAC With 'A' Grade
ISO 9001:2015 Certified

aulooks@andhrauniversity.edu.in
aulooks.vizag@gmail.com

ఫోన్ : 0891- 2844000

October 2021

Chief Patron : Prof. P.V.G.D. Prasad Reddy | Chief Editor Prof. K.Samatha | Publisher : Prof. V.Krishna Mohan

సంపుటి : 3 | సంచిక : 28 | పేజీలు : 4


## ఉన్నత విద్య సమీక్షలో ఏయూ వీసీ

### విద్యాసంస్కరణలపై సీఎం దిశా నిర్దేశం
### ఏయూ వీసీ ఆచార్య ప్రసాద్ రెడ్డికి ప్రశంసలు



ఏయూ న్యూస్,అక్టోబర్ :రాష్ట్ర ముఖ్యమంత్రి వై. ఎస్ జగన్ మోహన్ రెడ్డి ఉన్నత విద్య రంగంపై సోమవారం ఉ దయం అమరావతిలో సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలోని ప్రభుత్వ విశ్వవిద్యాలయాల ఉ పకువలకులతో ముఖ్యమంత్రి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డిప్రసాద రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రవిశ్వవిద్యాలయంలో జరుగుతున్న అభివృద్ధిని వివరించారు. ఏయూ ప్రగతికి భవిష్యత్లో అనుసరించే ప్రణాళికలను ముఖ్యమంత్రి.. వై.ఎస్ జగన్ మోహన రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం వివిధ పరిశ్రమలతో కలసి పనిచేస్తున్న విధానం, చెయిర్ ప్రొఫెసర్ల ఏర్పాటు తదితర వివరాలను వీసీ ప్రసాదరెడ్డి వివరించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఫిబ్రవరి మాసంలో వెలువరించే నోటిఫికేషన్లో బోధన ఖాళీలు పారదర్శకంగా, ప్రతిభకు ప్రాధాన్యత ఇస్తూ చేపట్టాలని సూచించారు. తనవైపు నుంచి ఎటువంటి ఒత్తిడి రాదని, ప్రతిభే కాలమానంగా నియామకాలు జరపాలని ఉపకులపతులకు స్పష్టం చేశారు. విశ్వవిద్యాలయాలలో సిలబస్ ను సమీక్షించాలని, ఈ ప్రక్రియలో భాగంగా అమెరికాలోని అత్యుత్తమ విశ్వవిద్యాలయాలు అనుసరిస్తున్న విధానాలను పరిశీలించాలని తెలిపారు. విద్యతో.. పాటు క్రమశిక్షణకు అత్యధిక ప్రాధాన్యత కల్పించాలని ముఖ్యమంత్రి చెప్పారు. పరిశ్రమలతో అనుసంధానించడంపై ప్రతీ విశ్వవిద్యాలయం ప్రత్యేక శ్రద్ధ చూపాలని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ సమావేశంలో ఉన్నత విద్య మండలి చైర్మన్ ఆచార్య కె. హేమచంద్రా రెడ్డి, ఉపాధ్యక్షులు ఆచార్య కె.రామమోహన రావు, ఆర్ యుకటి చాన్సలర్ ఆచార్య కె.సి. రెడ్డి, ఉన్నత విద్యశాఖ ముఖ్య న్సిపల్ సెక్రటరీ సతీష్ చంద్ర వివిధ విశ్వవిద్యాలయాల ఉపకులపతులు తదితరులు పాల్గొన్నారు.



## ఆంధ్ర విశ్వవిద్యాలయంలో 600 సీట్లు పెంపు

### వెల్లడించిన వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి
### 10 శాతం సీట్లు ఇతర రాష్ట్రాల వారు కేటాయింపు



ఏయూ న్యూస్, అక్టోబర్: ఆంధ్రవిశ్వవిద్యాలయం ప్రగతికి వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఇతర రాష్ట్రాల విద్యార్థులను ఆకర్షించలేకపోవడంతో ఆ ప్రభావం వివిధ ర్యాంకింగుల్లో స్పష్టంగా కనిపిస్తోంది. ఈ అంశంపై సమీక్ష అనంతరం ఆ లోటు భర్తీ చేసేలా ఆర్ట్స్, సైన్స్ కళాశాలల పరిధిలో నిర్వహిస్తున్న పలు కోర్సుల్లో 25 శాతం వరకు సీట్లను పెంచారు. ఫలితంగా సుమారు 600 సీట్లు పెరుగనున్నాయి. వాటిలో పదిశాతం ఇతర రాష్ట్రాల విద్యార్థులకు కేటాయిస్తారు. తద్వారా ఆదాయం కూడా పెరగనుంది. ప్రస్తుతం కల్పిస్తున్న ప్రవేశాల్లో 'నాన్ లోకల్' కేటగిరీ ఉన్నప్పటికీ అందులోనూ తెలుగువారే చేరుతున్నారు. ప్రత్యేకించి ఇతర రాష్ట్రాల విద్యార్థులకు సీట్లు కేటాయింపు లేకపోవడంతో వారు పోటీపడలేని పరిస్థితి ఉంది. ప్రస్తుతం ఇతర రాష్ట్రాల విద్యార్థులకు కేటాయించిన సీట్లలో వారు చేరకపోతే మళ్లీ వాటిని స్థానికులకే కేటాయించాలని నిర్ణ యించారు. అలాగే మరికొన్ని విభాగాలపైనా దృష్టిసారించారు. చెన్నై ఐ.ఐ.టిలో మాత్రమే 'ఎన్విరాన్మెంటల్ ఇంజినీరింగ్ కోర్సు అందుబాటులో ఉంది. దీనికి ఉన్న డిమాండ్ను దృష్టిలో పెట్టుకొని ఏయూలో కూడా 'పర్యావరణ ఇంజనీరింగ్ కోర్సుకు రూపకల్పన చేశారు. 30 సీట్లను భర్తీ చేయనున్నారు. పీహెచ్ సీట్లను పెంచాలన్న లక్ష్యంతో 'ట్రాన్స్ డిసిప్లినరీ రీసెర్చ్' హన్ను ఏర్పాటు చేశారు. అనుబంధ కళాశాలల్లోని అర్హులైన అధ్యాపకులకు 'గైడ్'గా వ్యవహరించే అవకాశాన్ని కల్పించారు. ప్రస్తుత సంవత్సరం సుమారు వంద మంది అధ్యాపకులకు రెండువందల మంది పరిశోధకులను కేటాయించనున్నారు. బీటెక్ కంప్యూటర్ సైన్స్ కోర్సుకు ఉన్న డిమాండును దృష్టిలో ఉంచుకుని అదనంగా మరో రెండు సెక్షన్లను అందుబాటులోకి తీసుకువచ్చారు. జర్నలిజం. విభాగానికి ఇద్దరు. ఫైన్ ఆర్ట్స్ విభాగానికి ఒకరు చొప్పున సహాయ ఆచార్యులను డిప్యుటేషన్పై నియమిస్తున్నారు.



## ఏయూ వైస్ ఛాన్సలర్‌తో
### అంబేద్కర్ యూనివర్సిటీ వీసీ భేటీ



ఏయూ న్యూస్, అక్టోబర్: ఆంధ్ర విశ్వవిద్యాలయం వీసీ ఆచార్య పి.వి.జి.డి.ప్రసాద రెడ్డితో శ్రీకాకుళం అం బేద్కర్ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య నిమ్మ వెంకటరావు బుధవారం ఉదయం భేటీ అయ్యారు. శ్రీకాకుళం వర్సిటీ నాక్ బి గ్రేడ్ సాధిం చిన సందర్భాన్ని పురస్కరించుకుని ఆయన ఏయూకు విచ్చేశారు. అంబేద్కర్ వర్సిటీ నాక్ గుర్తింపు పొందడంపై ఏయూ వీసీ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యా సంబంధ అంశా లపై ఇరువురు చర్చించారు. అనంతరం ప్రసాద రెడ్డికి నిమ్మ వెంకటరావు జ్ఞాపిక బహూకరించారు.

## ఆచార్యులు నిబద్ధతతో సేవలందించాలి

ఏయూ న్యూస్, అక్టోబర్ : ఆంధ్ర విశ్వవి ద్యాలయం ఆచార్యులు నిబద్ధతతో సేవలు అందిం చాలని వీసీ ఆచార్య పి.వి.జి.డి.ప్రసాదరెడ్డి కోరారు. మచిలీపట్నం కృష్ణా విశ్వవిద్యాలయం జర్నలిజం విభాగం బోధనా సిబ్బందిని ప్రభుత్వం ఆంధ్ర విశ్వవిద్యాలయంలో విలీనం చేసింది. దీంతో ఆ వర్సిటీకి చెందిన డాక్టర్ టి.విజయలక్ష్మికి ఏయూలో అసిస్టెంట్ ప్రొఫెసర్గా శుక్రవారం తన కార్యాల బియంలో నియామక ఉత్తర్వులను వీసీ అందజేసి అభినందించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం నాక్కు సమాయత్తం అవుతున్న తరుణంలో ఆచార్యుల సేవలు ఎంతో కీలకంగా నిలుస్తాయని ప్రసాదరెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో జర్నలిజం ఇన్చార్జి విభాగాధిపతి ఆచార్య చల్లా రామకృష్ణ పాల్గొన్నారు.



## నీటి వనరుల నిర్వహణపై అంతర్జాతీయ వెబినార్

ఏయూ న్యూస్, అక్టోబరు: యునైటెడ్ నేషన్స్ యూనివర్సిటీ ఇనిస్టిట్యూట్ ఫర్ ది అడ్వాన్స్డ్ స్టడీ ఆఫ్ సస్టైనబిలిటీ (యూఎనారీ-ఐఏఎస్), ఏయూ, రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీ (ఆర్జీయూ కేటీ) శ్రీకాకుళం సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం నీటి వనరుల నిర్వహణపై అంతర్జాతీయ వెబినార్ జరిగింది. ఆ ర్జీయూకేటీ చాన్సలర్, గవర్నింగ్ కౌన్సిల్ చైర్మన్ ప్రొఫె సర్ కేసీ రెడ్డి ప్రారంభ ఉపన్యాసం చేస్తూ నీటి వనరుల ప్రాధాన్యతను వివరించారు. ఏయూ పూర్వ ఆచార్యుడు. ఎం.ప్రసాదరావు మాట్లాడుతూ నీటివనరుల వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. జీవీఎంపీ కమిషనర్ డాక్టర్ సృజన, యూఎన్ యూ-ఐఏఎస్ అకడ మిక్ డైరెక్టర్ ప్రొఫెసర్ కెన్సుకే పుకుషి, డాక్టర్ గీతామో హన్, డాక్టర్ సరోజ ఖమార్ చపాగైన్, ఏపీ జలవనరుల శాఖ జాయింట్ డైరెక్టర్ కేఎస్ శాస్త్రి, ప్రొఫెసర్ పి. జగదీశ్వ రరావు, అమరేందర్రెడ్డి తదితరులు పాల్గొని ప్రసంగిం చారు. వెబినార్లో భారత్, జపాన్ తో పాటు పలు ప్రాంతా లకు చెందిన వందమందికి పైగా ప్రతినిధులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాలకు రిజర్వేషన్ ఫలాలు



## బీసీ శాసనసభా కమిటీ చైర్మన్ జంగా కృష్ణమూర్తి

ఏయూ న్యూస్, అక్టోబర్ : రాజ్యాంగం అందిం చిన రిజర్వేషన్ ఫలాలు అన్ని వర్గాలకు చేరాలని, ఆ దిశగా విశ్వవిద్యాలయం పనిచేయాలని ఏపీ వెను కబడిన సంక్షేమ శాఖ శాసనసభా కమిటీ చైర్మన్ జం గా కృష్ణమూర్తి అన్నారు. చైర్మన్ నేతృత్వంలో కమిటీ సభ్యులు అదీప్ రాజ్, డి. రామారావు గురువారం ఏయూ ఉన్నతాధికారులతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఏయూలో ఖాళీలు భర్తీ, నియామ బహూకరించారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కాలు జరిపే విధానం, రూల్ ఆఫ్ రిజర్వేషన్ కె. సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి. కృష్ణమోహన్, అమలు జరుగుతున్న తీరు తదితర అంశాలను ఎమ్మెల్యే బాబూరావు, బీసీ సంక్షేమ శాఖ అధికా ప్రత్యక్షంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. రులు పాల్గొన్నారు. సింహాచలంలో జంగా కృష్ణమూ భవిష్యత్లో ఇదే విధమైన విధానాలను అవలంబిం ర్తి మాట్లాడుతూ బీసీల రిజర్వేషన్లను సక్రమంగా చాలని సూచించారు. ముందుగా ఏయూ వీసీ పాటిస్తున్నారా లేదా అని చూడాల్సిన బాధ్యత తమ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి కమిటీ చైర్మన్ జంగా కమిటీపై ఉందన్నారు. బీసీ వర్గాలను అన్ని విధా కృష్ణమూర్తిని స్వాగతించారు. వర్సిటీలో సామాజిక లుగా ఆదుకోవడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ న్యాయం అమలవుతున్న విధానం, పరిపాలన పద జగన్మోహన్రెడ్డి పనిచేస్తున్నారన్నారు. జనగణన వుల్లో బీసీలకు ఇస్తున్న ప్రాధాన్యాన్ని తెలియజే సమస్య దేశ వ్యాప్తంగా ఉందని, కులాల ప్రాతిప శారు. ఏయూ పాలక మండలి, పరిపాలన పద దికన జనగణన జరిగితేనే రాజ్యాంగబద్ధమైన వుల్లో అన్ని వర్గాలకు సమ ప్రాధాన్యం కల్పిం హక్కులు బీసీలకు వస్తాయన్నారు. శుక్రవారం ఉత్త చామన్నారు. ఈ సందర్భంగా వర్సిటీ తరపున రాంధ్ర జిల్లాలకు సంబంధించి బీసీ వెల్ఫేర్ శాఖపై సమీక ఉంటుందన్నారు.

# బీఆర్క్ ప్రవేశాల నోటిఫికేషన్ విడుదల

ఏయూన్యూస్, అక్టోబర్ :రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్క్ కోర్సులో ప్రవేశాలకు నోటిఫికేషన్ శనివారం విడుదల అవుతుందని కన్వీనర్ ఆచార్య వై. అబ్బులు తెలిపారు. నోటిఫికేషన్, ప్రవేశాల ప్రక్రియ విధానం ఉన్నత విద్యా మండలి వెబ్సైట్ www.apsche.org లేదా ఆంధ్ర విశ్వవిద్యాలయం వెబ్సైట్ www.andhrauniversity.edu.in నుంచి పొందవచ్చునన్నారు. విద్యార్థుల సర్టిఫికెట్ల పరిశీలన, వెబ్ ఆప్షన్లు ఇవ్వడం, ప్రవేశం పొందిన అనంతరం ఫీజుల చెల్లింపు వంటి ప్రక్రియలన్నీ ఆన్లైన్ విధానంలో జరుగుతాయని, విద్యార్థులు గమనించాలని ఆయన సూచించారు

# 1 నుంచి యోగా తరగతులు




ఏయూ న్యూస్, అక్టోబరు: ఆంధ్ర విశ్వవిద్యాలయం యోగా విభాగం ఆధ్వర్యంలో నవంబరు 1 నుంచి నెల రోజుల పాటు హృద్రోగ వ్యాధిగ్రస్తులకు యోగా, నాచురోపతి తరగతులు నిర్వహిస్తున్నట్టు విభాగాధిపతి డాక్టర్ కె.రమేష్బాబు, డైరెక్టర్ భానుకుమార్ తెలిపారు. యోగా విలేజ్లో ఉదయం 9 నుంచి 10.30 గంటల వరకు ఆఫ్లైన్లో ఈ కార్యక్రమం జరుగుతుందని, ఆసక్తి గలవారు 9701342985, 9398019922 నంబర్లలో సంప్రతించాలని కోరారు.

## పీజీ, డిప్లమో కోర్సుల

# దరఖాస్తు గడువు పెంపు



ఏయూ న్యూస్, అక్టోబర్: ఆంధ్ర విశ్వవిద్యా లయం నిర్వహిస్తున్న పీజీ, పీజీ డిప్లమో కోర్సుల్లో ప్రవే శాలకు దరఖాస్తు గడువును ఈ నెల 29వ తేదీ వరకు పొడిగించినట్లు ప్రవేశాల సంచాలకుడు ఆచార్య డి.ఎ. నాయుడు తెలిపారు. నవంబరు 1వ తేదీన సర్టిఫికెట్ల పరిశీలన జరిపి సీట్లు కేటాయిస్తామన్నారు. పీజీ డిప్లమో విభాగంలో యోగా, డిప్లమో విభాగంలో రెండేళ్ల కాలవ్య వధితో నటన, దర్శకత్వం, ఏడాది కాల వ్యవధితో లలిత సంగీతం, ఆధ్యాత్మిక గీతాలు, నృత్యం, కర్ణాటక సంగీ తం, మృదంగం, ఘటం, కంజీరాలలో, ఆరు నెలల కాల వ్యవధితో ఫ్రెంచ్, జర్మన్, జపనీస్, ఫోటోగ్రఫీ, సాఫ్ట్స్కిల్స్, స్పానిష్ కోర్సుల్లో ప్రవే శాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.

# ఐఓసీ సభ్యునిగా ఆచార్య పురుషోత్తం



ఏయూ న్యూస్, అక్టోబర్ : ఆంధ్ర విశ్వవిద్యాలయంలో డీపీఐఐటీ–ఐపీఆర్ చెయిర్ ప్రొఫెసర్గా పనిచేస్తున్న ఆచార్య హనుమంతు పురుషోత్తంను ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ నైన్ ఎక్స్ట్రనల్ సభ్యునిగా నియమించింది. ఈ సందర్భంగా ఆయన్ని ఏయూ వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి, రిజి స్ట్రార్ ఆచార్య వి. కృష్ణమోహన్ అభినందించారు.

# విద్యార్థులు సమస్యలపై సమీక్ష



ఏయూ న్యూస్, అక్టోబర్ : ఆంధ్ర విశ్వవిద్యాలయంలో విద్యార్థులకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని విద్యార్థి వ్యవహారాల డీన్ ఆచార్య ఎన్. విజయమోహన్ అన్నారు. శుక్రవారం తన కార్యాల యంలో సైన్స్ కళాశాల పరిధిలో క్లాస్ రిప్ర జెంటేటివ్ తో ఆయన సమావేశమయ్యారు. విభాగాలు, వసతి గృహాల వారీగా విద్యార్థుల ఇబ్బందులు అడిగి తెలుసుకున్నారు. వీటిని పరిష్కరించే దిశగా వెంటనే సంబంధిత విభాగాధిపతులు, వసతి గృహాల వార్డెన్లతో ఆయన సమన్వయం జరిపారు. విద్యార్థులకు స్నేహపూర్వక వాతావరణం కల్పించడం జరు గుతోందన్నారు. ఎటువంటి సమస్య వచ్చినా విభాగాధిపతి, ప్రిన్సిపాల్, విద్యార్థి వ్యవహా రాల డీన్ల దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో అకడమిక్ డీన్ ఆచార్య కె. బస వయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భోజన నాణ్యతలో రాజీ పడొద్దు



ఏయూ న్యూస్, అక్టోబర్: విద్యార్థులకు అందించే భోజనం నాణ్యతలో రాజీ పడొద్దని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి.ప్రసాద రెడ్డి ఆదేశించారు. ఆర్ట్స్ కళాశాల హాస్టల్స్ వార్డెన్లు, మెస్ సిబ్బందితో మంగళవారం ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పరిశుభ్రమైన వాతావరణంలో, నాణ్యమైన, రుచికరమైన భోజనం విద్యార్థులకు అందించాలని ఆదేశించారు. విద్యార్థుల నుంచి చిన్నపాటి ఫిర్యాదు వచ్చినా ఉపేక్షించేది లేదని చెప్పారు. మెస్ నాణ్యత, సిబ్బంది పనీతీరును నిరంతరం పర్యవేక్షించాలని, అధికారులు ఆకస్మిక తనిఖీలు జరపాలని వీసీ సూచించారు. నాణ్యత లోపిస్తే తక్షణమే బాధ్యులపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతీ హాస్టల్కు ప్రత్యేకంగా పర్యవేక్షకులను నియమిస్తామని. హాస్టల్ సూపరింటెండెంట్ నిత్యం మెస్లను పరిశీ లించి, సిబ్బంది పనితీరును గమనించాలని ఆదేశిం చారు. అనంతరం చీఫ్ వార్డెన్ డాక్టర్ పేటేటి ప్రేమానందంతో మాట్లాడి హాస్టల్కు అవసరమైన మరమ్మత్తులు చేపట్టాలని, దీనికి సంబంధించిన పూర్తి వివరాలు సత్వరమే అందించాలని కోరారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, వార్డెన్ ఆచార్య వెంకటేశ్వర్లు, విద్యార్థి వ్యవహారాల డీన్ ఆచార్య ఎన్. విజయ మోహన్ పాల్గొన్నారు.

# విలువలే సంస్థ ప్రగతికి ఆధారం

## ఘనంగా ప్రారంభమైన విజిలెన్స్ వారోత్సవాలు

ఏయూ న్యూస్ అక్టోబర్ : విలువలు, సమగ్రతే సంస్థ ప్రగ తికి మూలమని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణ మోహన్ అన్నారు. ఏయూ కామర్స్ మేనేజ్మెంట్ విభాగంలో ఆజాదీకా అమృత్ మహెూత్సవ్లో భాగం గా మంగళవారం ఉదయం హిందుస్తాన్ పెట్రో లియం కార్పొరేషన్ లిమిటెడ్ నిర్వహించిన విజిలెన్స్ వారోత్సవాలు ప్రారంభోత్సవ సదస్సులో ఆయన ప్రసంగించారు. అవినీతికి దూరంగా ఉండాలని యువతకు సూచించారు. సమాజం నుంచి మంచిని మాత్రమే స్వీకరించాలని, గౌరవంగా జీవిండం ఎం తో ప్రధానమన్నారు. హెచ్ పీసీఎల్ జీఎం(హెచ్ ఆర్) కె.నగేష్





మాట్లాడుతూ సంస్థలో మన బాధ్య తను పూర్తిస్థాయిలో నిర్వర్తించడం, నిజాయతీగా జీవించడం మనలో అంతర్భాగం కావాలన్నారు. హెచ్పీసీఎల్ విజిలెన్స్ విభాగం డీజీఎం సాకేత్ కాలికర్ మాట్లాడుతూ సమగ్రత, స్వావలంబన సాధించే దిశగా పనిచేయాలన్నారు. ఈ ప్రక్రియలో వ్యక్తిగత లాభాన్ని ఆశించకుండా, సంస్థ అభివృద్ధి కోసం పనిచేయాలన్నారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాలల విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. నగర వ్యాప్తంగా 22 పాఠశాల నుంచి పది వేల మం దికిపైగా విద్యార్థులు పాల్గొని వర్చువల్ విధానంలో సమగ్రతా ప్రతిజ్ఞను తెలుగు, ఇంగ్లిష్, హిందీ భాషల్లో చేశారు. అనంతరం వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ను హెచ్పీసీఎల్ తరపున సత్కరించారు. కార్యక్రమంలో చీఫ్ మేనేజర్ (హెచ్ ఆర్) వి.ప్రభాకర్, మేనేజర్(హెచార్ భారతి నట రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏయూ ఇంజినీరింగ్ కళాశాలలో క్లీన్ఇండియా




ఏయున్యూస్, అక్టోబర్ : ప్రధాని నరేంద్ర మోదీ పిలుపులో భాగంగా ఆంధ్రా యూనివర్సిటీ ఇంజినీరింగ్ కళా శాల ఆవరణలో ఏయూ ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో శనివారం క్లీన్ ఇండియా కార్యక్రమం నిర్వహిం చారు. ఏయూ రిజిస్ట్రార్ వి. కృష్ణమోహన్ కార్యక్ర మాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పరిశుభ్రతపై ప్రతి ఒక్కరికీ అవగా హన కల్పించడం కోసమే క్లీన్ ఇండియా కార్యక్ర మాన్ని కేంద్రం అమలు చేస్తుందన్నారు. విద్యార్థు లంతా అంకితభావం, దేశభక్తి, క్రమశిక్షణతో మెలగాలని సూచించారు. ఈ సందర్భంగా 400 మంది వలంటీర్లు 500 కిలోల మేరకు ప్లాస్టిక్ వ్యర్థాలు తొలగించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రాంతీయ కేంద్రం (హైదరాబాద్) ప్రతినిధి కేసీ రెడ్డి, సమన్వయకర్త డాక్టర్ ఎస్. హరనాథ్, ఈటీఐ సమన్వయకర్త పి.రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.



# పోషకాహారం లోపాన్ని సరిదిద్దాలి

## ఏయూ రెక్టార్ ఆచార్య సమత



ఏయూ న్యూస్, అక్టోబర్ : దేశంలో పోషకాహార లోపాన్ని సరిదిద్దాల్సిన అవసరం ఉందని ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత అన్నారు. శుక్రవారం ఉదయం ఏయూ సెంటర్ ఫర్ స్టడీ ఆన్ సోషల్ ఎక్స్ క్లూజన్ అండ్ ఇక్లూజివ్ పాలసీ స్టడీస్ నిర్వహించిన పోవర్టీ అండ్ మాల్ న్యూట్రిషన్ ఇష్యూస్ అండ్ చాలెంజెస్ జాతీయ సదస్సును ఆమె వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా రెక్టార్ మాట్లాడుతూ కోవిడ్ కారణంగా సమస్య మరింత తీవ్రంగా మారిందన్నారు. సిఎస్ఎస్ఐపి సంచాలకులు డాక్టర్ పి.సుబ్బారావు మాట్లా డుతూ దేశంలో అధికశాతం ప్రజలు పేదరికంతో ఇబ్బందులు ఎ పడుతున్నారన్నారు. ఆంధ్రామెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.వి. సుధాకర్ మాట్లాడుతూ ఐదేళ్లలోపు చిన్నారులకు పోషకాహారం అందించడం ఎంతో అవసరమన్నారు. జెఎన్యూ ఆచార్యులు ఆచార్య సంఘ మిత్ర ఆచార్య, ఎన్ బాబావలి, తదితరులు ప్రసంగించారు.

# జర్నలిజం విద్యార్థులకు ఉపాధి అవకాశాలు

ఏయూ న్యూస్, అక్టోబర్: ఆంధ్ర విశ్వవిద్యాలయం జర్నలి జం విద్యార్థులకు ఉపాధి అవకాశాలు విస్తృతం అవు తున్నాయని వర్సిటీ వీసీ ఆచార్య పి.వి.జి.డి.ప్రసాద రెడ్డి అన్నారు. ఏయూ జర్నలిజం విభాగం అసిస్టెం ట్ ప్రొఫెసర్గా డాక్టర్ సి.ఎం. వినయకుమార్ విధుల్లో చేరారు. ఈ మేరకు శు క్రవారం ఆయన వీసీ ప్రసాదరెడ్డి నుంచి నియామక ఉత్తర్వులు స్వీకరిం చారు. కృష్ణా విశ్వవిద్యాలయం జర్నలిజం విభాగం బోధనా సిబ్బందిని ఆంధ్ర విశ్వవిద్యాలయంలో విలీనం చేయడం తెలిసిందే. దీంతో ఏయూకు విన య్కుమార్ వచ్చారు. ఈ సందర్భంగా వీసీ మాట్లా డుతూ సమాజ అవసరాలకు అనుగుణంగా విద్యా ర్థులను తీర్చిదిద్దాలన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిజం విభాగాధిపతి ఆచార్య డివిఆర్ మూర్తి పాల్గొన్నారు.




# 31న ఏపీసెట్ ప్రవేశ పరీక్ష

## హాజరు కానున్న 36,867 మంది విద్యార్థులు

## నిమిషం ఆలస్యమైనా అనుమతి లేదు



ఏయూ న్యూస్ అక్టోబర్:ఈ నెల 31న రాష్ట్ర స్థాయి అర్హత పరీక్ష ఏపీసెట్ 2021 నిర్వహించనున్నట్లు ఏపీసెట్ మెంబర్ సెక్ర టరీ ఆచార్య కె. శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 8 ప్రాంతీయ కేంద్రాల పరిధిలో 78 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. 30 సబ్జెక్టుల్లో నిర్వ హిస్తున్న ఏపీసెట్కు 36,667 మంది దర ఖాస్తు చేశారన్నారు. పరీక్ష ఉదయం 9.30 నుంచి 12.30 గంటల వరకు జరుగు తుందని, గంట ముందుగా విద్యార్థులను కేంద్రంలోనికి అనుమతిస్తామన్నారు. పరీక్షకు నిమిషం ఆలస్యంగా వచ్చినా అనుమతించేది లేదని స్పష్టం చేశారు. విద్యార్థులు కోవిడ్ నిబంధనలు పాటిస్తూ మాస్క్ ధరించి. హాజరు కావాలని, తమ వెంట వాటర్ బాటి ల్ను తీసుకురావచ్చన్నారు. దివ్యాంగులు ఒక రోజు ముందుగానే సహాయకుని కోసం దర ఖాస్తు చేసుకోవాలన్నారు. హాల్టికెట్లు ఏపీ సెట్ వెబ్సైట్ నుంచి డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు.

# ఏయూ దూరవిద్య పరీక్ష కేంద్రాల మార్పు

ఏయూ న్యూస్, అక్టోబర్ : ఏయూ దూరవిద్య కేంద్రం పరిధిలో బీఏ, బీకామ్, బీఎస్సీ మొదటి సంవత్సరం క్యాలెండర్ ఇయర్ పరీక్షలు ఈ నెల 25 నుంచి ప్రారంభం కాను న్నాయి. పలు పరీక్ష కేంద్రాల్లో మార్పులు చేసినట్లు కేంద్రం సంచాలకుడు ఆచార్య కె. విశ్వేశ్వర రావు తెలిపారు. సబ్బవరం పీఎంఎన్ కళాశాల విద్యార్థులు అనకాపల్లి ఏఎంఏఎల్ కళాశాలలో, గాజువాక ఎంవీఆర్ కళాశాల విద్యార్థులు టీఎ స్ఆర్–టీబీకే కళాశాలలో పరీక్షలకు హాజరు కావాలని సూచించారు. వివరాలకు ఏయూ వెబ్సైట్లోను, 99634 74712 0891 2844163, 2550228 నంబర్లలో సంప్రదిం చాలని సూచించారు.



# ప్రాంతీయ నైపుణ్య పోటీల ఏర్పాట్లపై సమీక్ష



ఏయూ న్యూస్, అక్టోబర్: ప్రాంతీయ నైపుణ్య పోటీల నిర్వహణ, ఏర్పాట్లపై ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య ప్రసాదరెడ్డి సమీక్ష నిర్వహించారు. శుక్రవారం ఏయూ పాలకమండలి సమావేశ మందిరంలో ఎన్.ఎస్.డి.సి, ఏపీఎస్ఎస్ డీసీ అధికారులతో కలసి ఆయన సమీక్ష జరిపారు. నవంబరు 30 నుంచి డిసెంబరు 4 వరకు విశాఖ వేదికగా ఈ పోటీలు నిర్వ హించనున్నారు. 51 ట్రేడ్లలో జరిగే ఈ పోటీలకు వేదికల ఏర్పాటు, అవసరమైన అంశా లపై చర్చించారు. అత్యధిక పోటీ లను ఏయూ వేదిక గా జరపాలని సూచించారు.

దీనికి అనుగు ణంగా వర్సిటీలో పలు ప్రాంగణా లను ఎంపిక చేశారు. కార్యక్ర మంలో ఏపీఎస్ఎస్డీసీ ఎండీ ఎన్. బంగార్రాజు, ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి. కృష్ణమోహన్, ఏయూ పాలకమండలి సభ్యులు ఆచార్య జేమ్స్ స్టీఫెన్, ఆచార్య డి. వి. రామకోటి రెడ్డి, స్కిల్ డెవలప్మెంట్ ఇన్స్టిట్యూట్ సీఈవో కె. నగేష్ పాల్గొన్నారు.

# ఏయూ న్యాయకళాశాలలో అజాదీకా అమృత మహోత్సవం ముగింపు






ఏయున్యూస్, అక్టోబర్: ఆంధ్ర విశ్వవిద్యాలయం కాలేజ్ ఆఫ్ లా, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సంయుక్తంగా అజారీకా అమృత మహొూత్సవం శుక్రవారం న్యాయ కళాశాలలో ముగిసింది. ఈ కార్య క్రమంలో జిల్లా ప్రధాన న్యాయ మూర్తి, చైర్మన్ జిల్లా న్యాయ సేవాది కార సంస్థ అవధానం మహిహం నాథ శర్మ న్యాయ శాస్త్రం అభ్యసిం చిన విద్యార్థులకు అవకాశాలు, సమాంతర న్యాయసేవకులు అందించే సేవలు పై ప్రశంగించారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.కె.వి. బులికృష్ణ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ ఆచార్య విజయలక్ష్మి, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కె. సీతామాణిక్యం పాల్గొన్నారు. అనంతరం వ్యాక్సినేషన్ శిబిరం నిర్వహించారు.

### ఐసీసీ సభ్యురాలిగా
## పేడాడ రమణ కుమారి



ఏయూ న్యూస్ అక్టోబర్ : ఆంధ్ర విశ్వ విద్యా లయం ఇంటర్నర్ కంప్లయిం ట్ కమిటీ సభ్యురాలిగా పేడాడ రమణ కుమారి నియమితులయ్యారు. శుక్రవారం ఏయూ వీసీ ఆచార్య ప్రసాద రెడ్డి నుంచి నియా రించారు. మహిళకు ఎటు వం ఉత్తర్వులు స్వీకరిస్తున్న రమణ కుమారి టి సమస్యలు ఎదురైనా ఈ కమిటీ వెంటనే స్పందించడం, ఫిర్యాదు తీసు కుని, విచారణ జరుపుతుంది. అదే విధంగా మహిళలపై లైంగిక దాడులు నిరోధిస్తూ, ప్రజల్లో లింగ సమానత దిశగా చైతన్యవంతం చేసే కార్యక్ర మాలను నిర్వహిస్తుంది.

## రెక్టార్ విభాగాల పరిశీలన



ఏయూ న్యూస్ అక్టోబర్ : ఆంధ్రవిశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల పరిధిలోని పలు విభాగా లను రెక్టార్ ఆచార్య కె.సమత శుక్రవారం పరిశీలించారు. దీనిలో భాగంగా విద్యా ర్థులు, సిబ్బంది హాజరు పట్టిక, తరగ తులు జరుగుతున్న విధానాన్ని ప్రత్య క్షంగా చూశారు. విభాగాలను పరిశు భ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచిం చారు. కోవిడ్ నిబంధనలు అమలు చేస్తూ తరగతుల నిర్వహణ జరగాలన్నారు. విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా విభాగాధిపతులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. రెక్టార్ తోపాటు ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి. రాజేంద్ర కర్మార్కర్, తదితరులు ఉన్నారు.

# మనిషి జీవితంలో సినిమా భాగమైంది



ఏయూన్యూస్, అక్టోబర్ : సమాజంలో ప్రతి మనిషి జీవితంలో నేడు సినిమా భాగమైందని ఆంధ్రవిశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య వి. కృష్ణమో హన్ అన్నారు. బుధవారం ఏయూ మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో ఇటీవల విడుదల అయిన పెళ్లిసందడి చిత్ర దర్శకురాలు, ఏయూ పూర్వవిద్యార్థిని స్వర్ణ గౌరి రోణంకిని వైజాగ్ ఫిల్మ్ సొసైటీ ఆధ్వర్యంలో సత్క రించారు. ఈ కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా హాజ రైన రిజిస్ట్రార్ మాట్లా దర్శకురాలు ఏయూ పూర్వ విద్యార్థిని కావడం గర్వంగా ఉందన్నారు. వి.ఎఫ్. ఎస్. అధ్యక్షులు ఆచార్య ఎన్.ఎ.డి.పాల్, వి.ఎఫ్.ఎస్. గౌరవ కార్యదర్శి నరవ ప్రకాశరావు, ఉమామహేశ్వరరావు తది తరులు పాల్గొన్నారు.

## భాషాశాస్త్రాలను అధ్యయనం చేయాలి



ఏయూ న్యూస్, అక్టోబర్: భాషా శాస్త్రాలను నిరంతరం అధ్యయనం చేయాలని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి, 'అన్నారు. గురువారం తన కార్యాలయంలో ఏయూ సాఫ్ట్‌స్కిల్ ట్రైనర్, భాషా పరిశోధకులు చల్లా కృష్ణవీర్ అభిషేక్ రచించిన 'దబ లాంగ్వేజ్ లైఫ్ స్కిల్స్' పుస్తకాన్ని ఆవిష్కరిం చారు. వీసీ మాట్లాడుతూ.. అంతరించిపోతున్న ఆదివాసీ భాషలపై అధ్యయనం చేయడం, వాటికి పుస్తక రూపాన్ని కల్పించడం ఎంతో మంచి పరిణామమన్నారు. కార్యక్రమంలో రిజి స్టార్ ఆచార్య వి. కృష్ణమోహన్ పాల్గొని పుస్తక రచయితను అభినందించారు.

## జీవనైపుణ్యాలపై శిక్షణ

ఏయూ న్యూస్, అక్టోబర్:ఆంధ్రా యూనివర్సిటీ న్యూక్లియర్ ఫిజిక్స్ విద్యార్థులకు జీవనైపుణ్యాలు అంశంపై శని వారం శిక్షణ ఇచ్చారు. ఈ విభాగం అధిపతి డాక్టర్ పీవీ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఇంపాక్ట్ సంస్థతో కుదుర్చుకున్న ఎంవోయూలో భాగంగా ఎంఎస్సీ విద్యార్థులకు శనివారం శిక్షణ ఇచ్చారు. ఈ సం దర్భంగా రోణకి వెంకటేశ్వరరావు లక్ష్యసాధన, – విద్యానైపుణ్యాలు అంశాలపై వివరించారు. ఇతర వక్తలు తల్లిదండ్రుల విలువలు, సమయపాలన, సమస్య – పరిష్కారం అంశాలపై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో శిక్షకులు జగదీష్, సతీష్ కుమార్, ఎం.ఉమామహేశ్వరరావు, సుబ్బారావు, ఏయూ నుంచి డాక్టర్ అప్పన్నబాబు, డాక్టర్ సీతామహాల క్ష్మి, ప్రొఫెసర్లు దుర్గాప్రసాద్, మధుసూదనరావు, ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఇద్దరు పరిశోధకులకు ఏయూ డాక్టరేట్లు



ఏయూ న్యూస్, అక్టోబర్: ఆంధ్రా యూనివర్సిటీ ఇంగ్లిష్ విభాగానికి చెందిన కె. సరళాబాయికి ఏయూ డాక్టరేట్ ప్రకటించారు. ప్రొఫెసర్ మంజులా డేవిడ్సన్ పర్యవేక్షణలో జరిపిన పరిశోధనకు డాక్టరేట్ లభించింది. ఈ మేరకు ఏయూలో "వీసీ ప్రసాదరెడ్డి నుంచి శనివారం ఉత్తర్వులు అందుకు న్నారు. ఏయూ తెలుగు విభాగానికి చెందిన అల్లు లోవబాబుకి డాక్టరేట్ లభించింది. భాస్కరభట్ల కృష్ణారావు రచనలు – ఒక పరిశీ లన అంశంపై



ఆచార్య బర్రా అప్పారావు పర్య వేక్షణలో జరిపిన పరిశోధనకు లోవబాబుకు డాక్టరేట్ ఉత్తర్వులను వీసీ ప్రసాదరెడ్డి శని వారం అందించారు.

## వర్సిటీకి పుస్తకాలు అందజేత

ఏయూ న్యూస్, అక్టోబర్: ఆంధ్ర విశ్వవిద్యాలయానికి నావి. కాదళ వైస్ అడ్మిరల్ కె.శ్రీనివాస్ పుస్తకాలు బహూ కరించారు. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి.ప్రసాద రెడ్డితో గురువారం ఆయన సమావేశమయ్యారు. మేనేజ్మెంట్ విద్యార్థులకు ఉపయుక్తంగా నిలిచే పలు విలువైన పుస్తకాలు అందించారు. తాను ఏయూ పూర్వ విద్యార్థిని కావడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏయూతో రక్షణ రంగ సంస్థలు చేసుకున్న అవగాహన ఒప్పందాలు, "నిర్వహిస్తున్న కోర్సులు తదితర వివరాలను వీసీ తెలియజేశారు. కార్యక్రమంలో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి. క్రిష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.



### అప్పలరాజుకు వర్సిటీ డాక్టరేట్



ఏయూన్యూస్, అక్టోబర్: ఆంధ్ర విశ్వవిద్యాలయం రాజనీతి శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి బి. అప్పలరాజుకు వర్సిటీ డాక్టరేట్ లభించింది. గ్రామీణ ప్రాంతాలలో ఉద్భవిస్తున్న నాయకత్వం అంశంపై ఆచార్య ఇ.ఎ.నారాయణ పర్య వేక్షణలో జరిపిన పరిశోధనకు డాక్టరేట్ వచ్చిం ది. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి. జి.డి.ప్రసాదరెడ్డి నుంచి డాక్టరేట్ ఉత్తర్వులను అప్పలరాజు స్వీకరించారు.

### శ్రీనివాసరావుకు డాక్టరేట్



ఏయూన్యూస్, అక్టోబర్: ఆంధ్ర విశ్వ విద్యాలయం రసాయన శాస్త్ర విభాగం లో పరిశోధన చేసిన ఆర్. శ్రీనివాసరావు ఏయూ పిహెచ్ డి వచ్చిం ది. ఆచార్య జి. నాగేశ్వర రావు, డాక్టర్ పి. శ్యామ ల పర్యవేక్ష ణలో మంగనీస్ టు అండ్ జింక్ టు, ఇన్ పెగ్ 400 అండ్ టిబిఎబి సెల్లార్ మీడియా అనే అంశంపై విజయవతంగా పరిశోధన చేశారు. ఈ సందర్భంగా 'ఏయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య ప్రసాదరెడ్డి శ్రీనివాసరావు పిహెచి ప్రొసీడింగ్ అందజేశారు.

Chief Patron Prof. P.V.G.D. Prasada Reddy, Chief Editor Prof K.Samatha,Publisher Prof V. Krishna Mohan, Chief Advisor Prof James Stephen, Technical Adviser D.Sivakumar Reddy, Editorial Team Dr. Challa Rama Krishna, Prof. D.Lalitha Bhaskari, Dr. T.Vijaya Lakshmi, Mr. V.V.S.V Narasimham, Dr. Ch. Satyanarayana, Andhra University South Campus, Visakhapatnam, Andhra Pradesh, India, Pin: 530 003, Phone : 0891-284422